విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 12, జూన్ 2024

సీఎం ప్రమాణ స్వీకార ప్రత్యక్ష ప్రసారానికి ఏర్పాట్లు చేయండి

- ముఖ్యమైన కట్టడాలకు విద్యుత్ దీపాలతో అలంకరణ చేయాలి

- కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర-అనంతపురం: సాధారణ ఎన్నికల అనంతరం ఈనెల 12వ తేదీన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమం గన్నవరం వద్ద కేసరిపల్లెలోని ఐటి టవర్ వద్ద నిర్వహించనున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసేందుకోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎంపిడిఓలు, డిఆర్డిఏ, మెప్మా, ఏపీఎస్ఆర్టీసీ అధికారులు, సిబ్బందితో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంకు సంబంధించి ప్రత్యక్ష ప్రసారంపై జిల్లా కలెక్టర్ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం (లైవ్ స్ట్రీమింగ్) కోసం జిల్లాలో అన్ని

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ఏర్పాట్లు చేపట్టాలన్నారు. జిల్లాలో గుర్తించిన 45 ప్రాంతాల్లో ప్రమాణస్వీకారం కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం కోసం ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలోని కలెక్టరేట్, టవర్ క్లాక్, ఫ్లై ఓవర్ బ్రిడ్జి, కార్పొరేషన్, మున్సిపల్ కార్యాలయాలు, ఇతర ముఖ్యమైన కట్టడాలకు విద్యుత్ దీపాలతో అలంకరణ చేయాలన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం నుంచి బుధవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొనడం జరుగుతుందని, ఇందుకోసం అని ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా నుంచి నియోజకవర్గానికి నాలుగు చొప్పున 32 బస్సులను ఏర్పాటు చేయగా, బస్సులో వెళ్తున్న వారిని క్షేమంగా తీసుకెళ్లి పార్కింగ్ స్థలం చేరుకుని మళ్ళీ తీసుకురావాలని, ఇందుకోసం నియమించిన ఇన్చార్జిలు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. బస్సులో పాసులు ఉన్న వారిని అనుమతించాలని, వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

కార్పొ'రేట్'ల భరతం పట్టండి

లక్షలాది రూపాయల ఫీజులు అక్రమంగా వసూలు చేస్తున్నారు..

ఐక్య విద్యార్థి సంఘాల నాయకుల ధ్వజం

డీఈఓ కార్యాలయం వద్ద మహా ధర్నా

విశాలాంధ్ర-జేఎన్టీయూపీ: ప్రభుత్వ నిబంధనలు పాటించ కుండా అనుమతులు లేకుండా నడుపుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలపైన చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం వద్ద మంగళ వారం ధర్నా చేపట్టారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి, ఎన్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యనమల నరేష్, ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పృధ్వి, విఎన్ఐవి రాష్ట్ర కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ. జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు క్లోజ్ అని బోర్డులు ఏర్పాటు చేశారన్నారు. పాఠశాల పేర్లతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్న తుంగలో తొక్కుతూ తరగతికి రూ.11వేల నుంచి రూ.15 వేల వరకు వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలు రెండు మూడు బ్రాంచ్లకు పర్మిషన్ తెచ్చుకొని ఏడు ఎనిమిది బ్రాంచులను నడుపుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు కనీసం ఆ విద్యా సంస్థలపైన కన్నెత్తి కూడా చూడడం లేదని పేర్కొన్నారు..
సీబీఎస్సీ పేరుతో అనుమ తులు లేకుండా లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియజేసిన వాటిపైన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.. టెక్నో ఒలంపియాడ్ సి బ్యాచ్ ఐకాన్ ఐపిఎల్ అంటూ వివిధ రకాల పేర్లు ఏర్పాటు చేసుకొని ఒక్కొక్క కోర్స్‌కు ఒక్కొక్క ఫీజుతో లక్షల దోపిడీ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు ఓబులేష్ మంజు ఉమామహేష్ వంశీ హరికృష్ణ విశ్వనాథ్ హర్ష రారాజు విశ్వనాథ్ ఆనంద్ పవన్ కార్తిక్ హుసేన్ అరుణ్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల తయారీ కేంద్రం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-శింగనమల : మండల పరిధిలోని లోలూరు క్రాస్ సమీపంలో ఉన్న భాస్కర్ ఫెర్టిలైజర్ ఎరువుల తయారీ కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారిణి యు.ఉమామహేశ్వరమ్మ మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు, లైసెన్సులు రా మెటీరియల్ రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లు, సేల్స్ రిజిస్టర్లు, ల్యాబ్ రిజిస్టర్లు, ల్యాబ్, తయారీ మెషినరీ, గోడౌన్ తనిఖీ చేశారు. ఎరువుల తయారీకి సంబంధించి ప్రతినెలా స్టాక్ రిపోర్ట్ తప్పకుండా ఉన్నతాధికారు లకు పంపాలని ఆదేశించారు. ఇందులో సహాయ వ్యవసాయ సంచాలకులు (రెగులర్) ఎం.వెంకటరాముడు, జిల్లా వ్యవ సాయ అధికారి కార్యాలయ సిబ్బంది అయిన టెక్నికల్ ఏవో బాలానాయక్, మండల వ్యవసాయ అధికారి ఎస్.అన్వేష్ కుమార్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా కొల్లాపురీ మహాలక్ష్మి దేవి రథోత్సవం..

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని తార కాపురం గ్రామంలో వెలసిన కొల్లా పూర్ మహాలక్ష్మి దేవి ఆల యంలో మంగళవారం 20వ వార్షికోత్సవ సందర్భంగా వైభవంగా కొల్లాపూర్ మహా లక్ష్మి దేవి రథోత్సవం అశేష జన సమూహం నడుమ నిర్వహించారు. అమ్మవారిని వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి ఉదయాన్నే చెలిమి వద్ద నుండి గంగా జలాన్ని వేలాది మంది భక్తుల నడుమ డ్రమ్స్ వాయిద్యాలతో ఊరేగింపుగా గంగజలాన్ని తీసుకొచ్చి గంగా జలాభిషేకం చేశారు. అనంతరం పంచామృత అభిషేకం, కుంకుమార్చన, ఆకు పూజ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం వేలాది మంది భక్తుల నడుమ ప్రత్యేకంగా అలంకరించిన రథంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించినానంతరం అమ్మ వారి రథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'విశ్వ విజేత' విద్యార్థి ప్రతిభ ...

విశాలాంధ్ర-తాడిపత్రి : యల్లనూరు రోడ్డు జయనగర్ కాలనీ 7వ అడ్డరోడ్డులో ఉన్న శ్రీ విశ్వ విజేత కోచింగ్ సెంటర్ విద్యార్థి ఎంసెట్ ఫలితాలలో ప్రతిభ చూపారని శ్రీ విశ్వ విజేత కోచింగ్ సెంటర్ నిర్వాహకులు కందుల నరేష్‌కుమార్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏ తల్లిదండ్రులైన తమ పిల్లలు ఉన్నత శిఖరాలకు ఎదగాలని కలలు కంటారని... అలాంటి కలను శ్రీ విశ్వ విజేత కోచింగ్ సెంటర్ విద్యార్థి ఎంసెట్ ఫలితాలలో కే.సాయి హనీష్‌రెడ్డి 140 మార్కులతో 28వ ర్యాంకు సాధించి నెరవేర్చారన్నారు. ఈ మేరకు విద్యార్థి సాయి హనీష్‌రెడ్డి తల్లిదండ్రులు, కోచింగ్ సెంటర్ నిర్వాహకు నిగా అభినందించారు.

మోడీ చిత్ర పటాలు పంపిణీ

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మండల కేంద్రంలో మంగళవారం బీజేపి జిల్లా అధ్యక్షుడు జియం శేఖర్ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యా లయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని బీజేపీ మండల నాయకులు పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ముచ్చటగా మోడీజీ మూడోసారి ప్రధానమంత్రి కావడంతో మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన చిత్రపటాన్ని ఉంచాలని అధికారులకు తెలిపారు. అనంతరం అధికారులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల జనరల్ సెక్రెటరి వెంకట్, లక్ష్మీనారా యణ, యువ మోర్చా అధ్యక్షుడు సంతోష్ కుమార్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు వరలక్ష్మి, ఓబీసి మోర్చా అధ్యక్షుడు కోదూరు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

డౌన్ సిండ్రోమ్ వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ : మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి మంగళవారం ఉరవకొండ మండలం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన ఆశా డే కార్యక్రమా నికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని డౌన్ సిండ్రోం అనే వ్యాధిపై సిబ్బందికి అవగాహన కల్పించారు. అనేక వ్యాధులపై ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పావని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మచ్చలేని సుదీర్ఘ సేవలు పోలీస్ శాఖ మరువదు

ఎస్పీ గౌతమిసాలి

పదవీ విరమణ చేసిన పోలీసులకు సన్మానం

విశాలాంధ్ర-అనంతపురం : సుదీర్ఘంగా పనిచేసి ప్రజలకు మీరు అందించిన సేవలు పోలీసుశాఖ ఎన్నటికీ మరువదని ఎస్పీ గౌతమిసాలి జిల్లాలో ఇటీవల పదవీ విరమణ చేసిన 9 మంది పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి అన్నారు. వీరిలో మంగళవారం ఏడుగురికి ఎస్పీ చేతుల మీదుగా స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సన్మానం చేశారు. పదవీ విరమణ పొందిన ఎస్సై వెంకటాచలపతి, ఏఎస్సైలు నాగరాజు, సయ్యద్ ఇబ్రహీం, జనార్ధన్, ఏఆర్ఎస్సై ఖాదర్ బాషా, శంకర్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ గౌస్ పీరాల దంపతులను ఎస్పీ పూలమాలలు, సాలువాలతో సత్కరించారు. ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా ... పదవీ విరమణ చేసిన సిబ్బంది క్షేమ సమాచారాలు అడగటంతో పాటు పిల్లలు ఎంత మంది, వారి ఏమి చేస్తున్నారు, తదితర వివరాలు తెలుసుకున్నారు. పదవీ విరమణ అనేది అందరికీ తప్పదని.. ఎలాంటి రిమార్కు లేకుండా నాలుగు దశాబ్దాలు పని చేయడం విశేషమని ఎస్పీ అభినందించారు. శేష జీవితం సుఖసంతోషాలతో గడపాలని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫెన్షన్ ద్వారా వచ్చే సొమ్ముతో మీ అవసరాలకు ఖర్చు పెట్టుకోవాలన్నారు. మీకు ఇంకా ప్రభుత్వం నుండీ అందాల్సిన

సన్మానిస్తున్న ఎస్పీ

ప్రయోజనాలు గానీ, పెన్షన్ విషయంలో గానీ ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. వెంటనే పరిష్కారమయ్యేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్.విజయ భాస్కర్‌రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజు, ఆర్ఐలు రెడ్డెప్పరెడ్డి, మధు, ఆర్ఎస్ఐ వెంకటేశ్వర్లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, జాఫర్, గాండ్ల హరినాథ్, శ్రీనివాసులనాయుడు, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం సమిష్టిగా పని చేద్దాం

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం సమిష్టిగా పని చేద్దామని జిల్లా ఎస్పీ గౌతమిసాలి సూచించారు. స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం ఎస్పీ పోలీసు అధికారులతో వెల్ఫేర్‌కమిటీ మీటింగ్ నిర్వహించారు. ప్రస్తుతం జిల్లాలో పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష చేశారు. ఆరోగ్యం, విద్య, విధులు, తదితర అంశాల పరంగా చేపట్టాల్సిన సంక్షేమ చర్యలను అందర్ని సమన్వయం చేసుకుని ముందుకెళ్లాలన్నారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీ ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజు, ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, మధు, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనాధికారి శంకర్, బి సూపరింటెండెంట్ ప్రసాద్, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, ఆర్ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ఎస్పీ పరిశీలించారు. పోలీస్ పెట్రోల్ బంకు, జిమ్, నర్సరీ, సిపిసి క్యాంటీన్, మహిళా బ్యారక్, శ్రీ కోదండ రామాలయం , కళ్యాణ మండపం, దర్గా, షాదీ ఖానా, చర్చి, ఇండోర్ స్టేడియం మరియు పోలీస్ కాంప్లెక్స్ లోని డార్మెటరీ, కన్వెన్సన్ హాలులను సందర్శించి అవి ఎలా అమలవుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు.

కల్తీ విత్తన, ఎరువులను విక్రయిస్తే చర్యలు తప్పవు...

బొమ్మనహల్ మండల వ్యవసాయ అధికారి సాయికుమార్

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బొమ్మనహల్ మండల వ్యవసాయ అధికారి సాయికుమార్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని ఉద్దేహల్ లోని ప్రైవేటు ఎరువు దుకాణం, మన గ్రోమోర్ సెంటర్ తనిఖీ చేశారు. అక్కడి రికార్డులను పరిశీలించి రైతులకు బిల్లులో కరెక్ట్ గా ఇవ్వాలని వారికి సూచించారు. పత్తి, మొక్కజొన్న, వరి విత్తన నిల్వలను పరిశీలించారు. రైతుకు బిల్లు ఇచ్చి అందులో రైతుల సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. అదీకృత డీలర్ ద్వారా తెచ్చుకున్న నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలి లేకపోతే సదరు దుకాణం లైసెన్స్ ను రద్దు చేస్తామని చెప్పారు. ఎరువుల దుకాణాలలో ఉన్న విత్తవాలు శాంపుల్స్ సేకరించారు. నాణ్యత పరిక్షలు జరిపి అందులో ఏమైనా లోపాలు వెలువడితే సంబంధితవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏఓ సాయికుమార్ అన్నారు గ్రామాలలో ఆర్బికెల ద్వారా రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం. చేసుకోవాలని తెలిపారు.
కందులు, పచ్చిరొట్ట విత్తనాలకు రిజిస్ట్రేషన్....భూమిలో సారం పెంచేందుకు పచ్చి రొట్ట ఎంతో ఉపయోగకరంని ఏఓ సాయికుమార్ అన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాయితీతో అందించే జీలిగ, జనుము 10 కిలోలు రూ. 440, పిల్లిపెసర 8 కిలో రూ. 536, కందులు 4 కిలోలు రూ. 392 ప్రకారం రైతులు చెల్లించి ఆర్బికెలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మధ్యాహ్న భోజన కార్మికులను కొనసాగించాలి

డిప్యూటీ తాహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర-ఉరవకొండ : మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులను యధావిధంగా కొనసాగించాలని ఏజెన్సీ యూనియన్ నాయకులు మంగళవారం ఉరవకొండ డిప్యూటీ తాహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు లక్ష్మీదేవి, నాగమ్మ, మహాదేవమ్మా, శ్రీదేవి, రామాంజనమ్మ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పుడు మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులను, శానిటేషన్ వర్కర్లను, నైట్ వాచ్మెన్‌లను తొలగించడం సమంజసం కాదన్నారు. ఏజెన్సీ నిర్వాహకులను మార్చడం వలన విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించరని కొన్ని సంవత్సరాలపాటు చాలీచాలని జీతాలతో విధులు నిర్వహించినట్లు గుర్తు చేశారు. కార్మికులకు సంఘీభావంగా సీఐటీయూ నాయకులు రంగారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

టీడీపీ నాయకులు దాడులు చేయడం హేయం

విశాలాంధ్ర-ఉరవకొండ: టీడీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచే ఉరవకొండలో ఆ పార్టీ శ్రేణులు వైసీపీ కార్యకర్తలపై దాడులకు తెగబడ్డారని ఇళ్లలోకి దూరి భౌతిక దాడులు చేస్తూ మహిళలను సైతం భయాందోళనకు గురి చేస్తున్నారని ఉరవకొండ చరిత్రలో గతంలో ఎప్పుడూ ఇలాంటి సంఘటనలు జరగలేదని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి సిపి వీరన్న, ఎంపీపీ నరసింహులు, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, ఆ పార్టీ రాష్ట్ర నాయకులు బసవరాజు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలలో గెలుపు, ఓటములు సహజమని, గతంలో ఉరవకొండ నియోజకవర్గంలో అనేక పార్టీలు ఓటమి, గెలుపును చూశాయని అయితే ఎన్నికల అనంతరం ఏ పార్టీ కూడా దాడులకు దిగలేదని గతంలో ఎన్నడూ లేనివిధంగా ఉరవకొండలో కొందరు టీడీపీ శ్రేణులు విచక్షణను మరిచి దాడులకు తెగబడుతున్నారని వైసీపీ కార్యకర్తలకు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సంఘటనల పట్ల ఉరవకొండ పట్టణ ప్రజలతో పాటు నియోజకవర్గంలో ప్రజలందరూ టిడిపి నాయకులు, కార్య కర్తలు వ్యవహరిస్తున్న తీరుపట్ల విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. దాడులను తక్షణమే ఆపి అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. అధికారం శాశ్వతం కాదని ఇలాంటి సంఘటనలు వల్ల టిడిపి పార్టీ తీవ్రంగా నష్టపోతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా కొంతమంది

విలేకరులతో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

టీడీపీ శ్రేణులు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను ధ్వంసం చేయడం శిలాఫలకాలను పగలగొట్టడం ప్రభుత్వ కార్యాలయాలను సైతం ధ్వంసం చేయడం లాంటి సంఘటనలు చేస్తున్నారని ఇలాంటి ఉన్మాదమైన చర్యలకు స్వస్తి పలకాలన్నారు. ఇలాగే దాడులు కొనసాగిస్తే ప్రతీకార దాడులకు సైతం వెనకాడేది లేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైసీపీ పార్టీ నాయకులు ఓబన్న, గోవిందు, ఈశ్వర్ రమేష్, ఓబయ్య, ఉల్లిగప్ప పాల్గొన్నారు.

డెంగీతో ఒక్క చిన్నారి మరణించరాదు..

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లాలో డెంగీ వ్యాధితో ఒక్క చిన్నారి మరణం కూడా సంభవించరాదని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మలేరియా కార్యాచరణ ప్రణాళిక, డెంగీ జ్వరంపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జూన్ నెల ప్రపంచ మలేరియా నెల అని, రోజువారీగా క్యాలెండర్ సిద్ధం చేసి వివరాలు అందించాలని, క్యాలెండర్ ప్రకారం అన్ని పనులు చేపట్టాలన్నారు. జిల్లాలో ఈ సీజన్‌లో చిన్నారులు ఎవరు డెంగీతో చనిపోరాదని, చిన్నారుల జీవితంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, జిల్లా మలేరియా అధికారి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ అందరూ కలిసికట్టుగా పనిచేసి మలేరియ, డెంగీ వ్యాధులను అరికట్టాలన్నారు. ఎవరికైనా డెంగీ వ్యాధి సోకినా తక్షణమే చికిత్స అందించాలని, మానవతా దృక్పథంతో ఆలోచించి 100 శాతం చికిత్సను పక్కాగా అందించాలన్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్‌తో కూడా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకొని ఎక్కడైనా వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే చికిత్స అందించేలా చిత్తశుద్ధితో పనిచేయాలని డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లకు సూచించారు. విస్తృతస్థాయిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు చేపట్టాలని, తాను కూడా తనిఖీ చేస్తానన్నారు. ఇంతకుముందు కేసులు వచ్చిన ప్రాంతాల్లో అధికారులు పర్యటించి వ్యాధులపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. దోమలను అరికట్టాలంటే మానవ ప్రయత్నం పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఫాగింగ్, ఫ్రైడే డ్రైడే యాక్టివిటీలు, ఆయిల్ బాల్స్ వేయడం, అవగాహన కార్యక్రమాలు చేపట్టడంపై కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఐఈసి యాక్టివిటీలను చేపట్టాలని, వచ్చే శనివారం ఆల్ ఇండియా రేడియో కార్యక్రమంలో ఫోన్ ఇన్ లైవ్ కార్యక్రమం నిర్వహించి వ్యాధులపై ప్రజలతో మాట్లాడాలని జిల్లా మలేరియా అధికారికి సూచించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డీఎఫ్ఓ వినీత్‌కుమార్, డీఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ పాల్ డా.రవికుమార్, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా మలేరియా అధికారి ఓబులు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఆర్డీ పివివిఎస్.మూర్తి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్, డీఈవో వరలక్ష్మి, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు

దోమల నివారణకు ఉరవకొండలో స్ప్రేయింగ్

విశాలాంధ్ర-ఉరవకొండ : దోమల నివారణకు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో మలేరియా వర్కర్ల చేత మలాథిన్ డబ్ల్యు డిపి స్ప్రేయింగ్ చేయించామని ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి తెలిపారు. మంగళవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేసవి సెలవులను పూర్తిచేసుకుని హాస్టల్‌కు విద్యార్థులు వచ్చేలోపే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దోమ కాటు వల్ల వచ్చే ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి విద్యార్థులను రక్షించడానికి అన్ని జాగ్రత్తలు కూడా తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, వైస్ ప్రిన్సిపాల్ ఎం.జయమ్మ పాల్గొన్నారు.

క్రిమిసంహారక రసాయనల తో స్ప్రే చేస్తున్న దృశ్యం..

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 12, జూన్ 2024

ఎన్‌డీపే కూటమి ప్రమాణ స్వీకారం నేడు ప్రత్యక్ష ప్రసారం

అన్ని మున్సిపల్ కేంద్రాల్లో ఏర్పాట్లు

విశాలాంధ్ర-పుట్టపర్తి : అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాష్ట్రంలో బుధవారం ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం కొలువు దీరనుంది. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఇతర మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం గన్నవరం వద్ద కేసారిపల్లిలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో అన్ని మున్సిపాలిటీల వద్ద ప్రత్యక్ష ప్రసారం ద్వారా జిల్లా ప్రజలంతా వీక్షించేందుకు యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం ఉదయం 10.00 గంటలు నుంచి అన్ని మున్సిపాలిటీ లలో ప్రధాన కేంద్రాలలో దీన్ని ప్రత్యక్షంగా తిలకించేందుకు భారీ ఎల్ఈడి స్క్రీన్లు, టివి సెట్లను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉదయం 11.27 లకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఒక పండుగ వాతా వరణంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఇతర మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, ప్రభుత్వ సూచనల మేరకు జిల్లా ప్రభుత్వ భవనాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.

కదిరి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో

విశాలాంధ్ర-కదిరి : రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఉదయం 11:27కు ప్రమాణ స్వీకారాన్ని ప్రజలంతా వీక్షించాలనే ఉద్దేశంతో కదిరి పట్టణంలో ఎమ్మెల్యే వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. నియోజకవర్గ ప్రజలు, ఎన్డీఏ కూటమి సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించడానికి ఆర్టీసీ బస్టాండ్ సమీపాన ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయడంతో తెలుగుదేశం జనసేన, బీజేపీ నాయకులు తరలిరావాలని టీడీపీ పట్టణ కార్యదర్శి డైమండ్ ఇర్ఫాన్ తెలిపారు.

ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవ వీక్షణకు ఏర్పాట్ల పరిశీలన

విశాలాంధ్ర-ధర్మవరం: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఈనెల 12వ తేదీ నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాట్ల ను ఆర్డీఓ వెంకట శివరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్ తో పాటు టిడిపి శ్రేణులు పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాట్లను నిర్వహించడం జరుగుతుందని ఆర్డీఓ తెలిపారు. అనంతరం టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని గొప్ప విజయాన్ని ఎన్డీఏ కూటమి సాధించిందని, ఈ విజయం ఒక మలుపురాణి ఘటన అని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజల కోసం, వారి కష్టాలను తీర్చేందుకు, చివరకు జైలు కూడా వెళ్లడం జరిగిందని, గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుని మానసికంగా హింసించినా కూడా, రాష్ట్ర ప్రజల కోసం ఎదురింటి గొప్ప విజయాన్ని సాధించడం జరిగిందన్నారు. అటువంటి నారా చంద్రబాబునాయుడు యొక్క ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారములు ఈ క్రీడా మైదానంలో ఏర్పాటు చేయడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. కావున నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మహేష్ చౌదరి, ఎల్. నరేంద్ర చౌదరి, ఫణికుమార్, నాగురు హుస్సేన్, తలారి చంద్రమోహన్ బాబు, రాంపురం శీన, గంగారపు రవి, మేకల రామాంజనేయులు, వాల్మీకి, అశోక్, పురుషోత్తం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ యూజీ 2024 పరీక్ష రద్దు చేయకుంటే బీజేపీ ప్రజా ప్రతినిధుల ఇళ్లు ముట్టడిస్తాం

ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర

విశాలాంధ్ర-ధర్మవరం: నీట్ యూజీ 2024 పరీక్ష రద్దు చేయకుంటే బిజెపి ప్రజా ప్రతినిధుల ఇళ్లను ముట్టడిస్తామని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర పేర్కొన్నారు. బుధవారం ధర్మవరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అర్ధనగ్నం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 4న విడుదలైన నీట్ యూజీ 2024 ఫలితాలు తప్పుల తడకగా ఉన్నాయని, 67 మంది విద్యార్థులు ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకును సాధించారని నేషనల్ ఎలిజి బులిటీ టెస్ట్ (ఎన్.టి.ఎ) ప్రకటించిందని తెలి పారు. ఇందులో 8 మంది విద్యార్థులు ఒకే సెంటరుకు చెందిన వాళ్లు ఉండడం గమనార్హం అన్నారు. పరీక్షలో కొందరు విద్యార్థులు 718, 719 మార్కులు సాధించారని, పరీక్షలో ప్రతి సరైన సమాధానానికి నాలుగు మార్కులు, అదేవిధంగా తప్పుడు సమాధానికి ఒక నెగిటివ్ మార్కింగ్ ఉంటుందని తెలిపారు. 720 పూర్తి మార్కులు సాధించిన విద్యార్థులు 68 మంది ఉన్నప్పుడు దాని తర్వాత వచ్చే ర్యాంకుల విద్యార్థులు వారి పూర్తి స్కోరు ఒక ప్రశ్నకు సమాధానం అసలే ఇవ్వకపోతే 716 మార్కులు సాధించి ఉండాలి. లేదా ఒక ప్రశ్నకు తప్పుడు సమాధానం ఇస్తే 715 మార్కులు వచ్చి ఉండాలన్నారు. అయితే తర్వాతి ర్యాంకులలో వచ్చిన విద్యార్థులు 719, 718 మార్కులు సాధించారని ఎన్.టి.ఎ ప్రకటించిన ఫలితాలలో స్పష్టంగా వెల్లడవుతోందని తెలిపారు. అంటే మార్కుల ప్రకటనలో ఎన్.టి.ఎ డొల్లతనాన్ని ప్రత్యక్షంగా తెలియజేస్తుందన్నారు. పరీక్ష నిర్వహణ సమయంలో సమయం కోల్పోయిన విద్యార్థులకు గ్రేస్ మార్కులను కల్పిస్తామని, అందుకే 719, 718 మార్కులు కూడా రావచ్చు అని ఎన్.టి.ఎ ప్రకటించింది అని, కానీ దేని ఆధారంగా, ఏ మెథడ్ను ఉపయోగించి గ్రేస్ మార్కులు ఇచ్చారో స్పష్టత లేదు అని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు నేడు ఒకే సెంటర్ నుండి 68 మంది టాపర్లు ఎందుకు ఉన్నారని, పాట్నా, గుజరాత్ ఇంకా అనేక ప్రాంతాల్లో పేపర్ లీక్ అయిందని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన కు గురవుతున్న సంబంధిత అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం కాదా అని వారు ప్రశ్నించారు. ఇది భారతదేశంలో జరిగిన అతిపెద్ద పరీక్ష స్కామ్ మారిందని తెలిపారు. ఈ స్కామ్ వల్ల డాక్టర్ చదువుదామనే లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం అయిందని, ఎన్.టి.ఎ నిర్వహించిన అన్ని పరీక్షలు ఇలాగే ఉంటున్నాయి అని మండిపడ్డారు. గత సంవత్సరం సి.యు.ఈ.టి పీ.జీ ప్రవేశాల ప్రక్రియలో కూడా ఎన్.టి.ఎ ఇలానే బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం జరిగిందన్నారు. దేశంలో వివిధ యూనివర్సిటీలకు ఒకే పరీక్ష విధానం పెట్టడం సరైనది కాదన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వివిధ పరీక్షలను సెంట్రలైజేషన్ చేస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఎ)ను తీసుకొని వచ్చిందని, ఇది నూతన జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం ప్రవేశ పరీక్షలన్నీ సెంట్రలైజేషన్ చేయడంలో భాగం అని,దీని ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారణి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే నని,దేశవ్యాప్తంగా వస్తున్న విద్యార్థుల ఆందోళనలను దృష్టిలో పెట్టుకొని పరీక్షను వెంటనే రద్దుచేసి, తిరిగి నిర్వహించాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం పిఎస్యు రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోందని తెలిపారు.లేనిపక్షంలో నూతనంగా ఎన్నికైన ఆంధ్ర ప్రదేశ్ బిజెపి ఎం.పి, కేంద్ర మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ధర్మవరం పట్టణ అధ్యక్షులు నందకిషోర్, నాయకులు మోహిత్, చంద్ర, రవి, తదితరులు పాల్గొన్నారు

పవన్ కల్యాణ్‌కు చిలకం మధుసూదన్‌రెడ్డి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర రాజకీయ ముఖచిత్రములో మునిపెన్నడూ లేని విధంగా జనసేన పార్టీ ఇరవై ఒక్క సీట్లకు గాను 21 సీట్లు నూరు శాతంతో స్ట్రైక్ రేట్‌తో ఘనవిజయం సాధించడం పట్ల జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి స్వయంగా మంగళగిరికి వెళ్లి, అక్కడ జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కళ్యాణ్‌ను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల చరిత్రలో పోటీ చేసిన సీట్లలో నూరు శాతం విజయం సాధించడం పవన్ కళ్యాణ్‌కే సాధ్యమైందని, రాజకీయ చరిత్రలో ఇది ఒక కీలకమని తెలిపారు. ఈ ఐదేళ్లలో రాష్ట్రం అభివృద్ధి దిశలో నడిపేందుకు పవన్ కళ్యాణ్ విశేష కృషి చేయడం జరుగుతుందని, రాష్ట్ర ప్రజల మన్ననలు తప్పక పొందుతారని తెలిపారు. జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు అందరూ కలిసి కష్టాన్ని కూడా లెక్క చేయకుండా ఇంతటి మెజార్టీ ఇవ్వడం మరచిపోలేని ఘటన అని పవన్‌కల్యాన్ అభివర్ణించారు. అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యేగా ఓడినా ప్రజా సమస్యలపై పోరాడుతాను..

బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి సాకే వినయ్ కుమార్

విశాలాంధ్ర-ధర్మవరం: తాను బీఎస్పీ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడిన, ఓడిపోవడం జరిగిందని, ఓటమిని అంగీకరిస్తూ.. మున్ముందు ప్రజా సమస్యలపై తప్పక పోరాడుతానని బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సాకే వినయ్ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, నాపై నమ్మకంతో ఓట్లు వేసి నా ఓటర్లకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే నా వెంట నడిచిన బీఎస్పీ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కూడా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజల తరఫున పోరాటం చేయడం నాకర్తవ్యమని, గడిచిన ఎన్నికల్లో నన్ను ఎంత ఇబ్బంది పెట్టినా ప్రచారాలను అడ్డుకొని ఎదుర్కోవడం జరిగిందని తెలిపారు. ప్రజా సమస్యలపై పరిష్కారానికై తాను నిరంతరం పోరాడుతానని తెలిపారు.

సత్య కుమార్ గెలుపు చరిత్రలో ఒక కీలకమైనది

బీజేపీ నాయకుడు డోలా రాజారెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలవడం రాజకీయ చరిత్రలో ఒక మరుపురాని సంఘటన అని, చరిత్రలో ఒక కీలకమైనదిగా బిజెపి నాయకుడు డోల రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు విజయవాడలోని సత్య కుమార్ యాదవ్ స్వగృహంలో వారు స్వయంగా కలిసి, పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి, ప్రత్యేకంగా శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలోనే నియోజకవర్గ ప్రజలు ఎన్నో కష్టాలను ఎదురుకోవడం జరిగిందని, నేడు ఆ సమస్యలకు పరిష్కారం సత్య కుమార్ ద్వారానే జరుగుతుందని తెలిపారు. ఒక బీసీ అభ్యర్థి 56 సంవత్సరాల తర్వాత ధర్మవరంలో ఎమ్మెల్యే కావడం నిజంగా అదృష్టమన్నారు. వారి వెంట ప్రజల సమస్యల కొరకై తాను ఎల్లప్పుడూ ఉంటానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన

బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్

విశాలాంధ్ర-ధర్మవరం: కేంద్రంలో నూతన ముఖ్యమంత్రివర్యులు అయిన బండి సంజయ్ కుమార్‌ను బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్, సీనియర్ నాయకులు అంబటి సతీష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బండి సంజయ్ మంత్రి కావడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని, వీరి హయాంలో దేశం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తదుపరి పుట్టపర్తి జిల్లా సమస్యలను వారు వివరించారు. ధర్మవరం నియోజకవర్గంలో చేనేత పరిశ్రమకు చేయూత ఇవ్వాలని వారు కోరడం జరిగిందన్నారు. తదుపరి కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ తనవంతుగా కేంద్ర, రాష్ట్రంలోని సమస్యలన్నీ కూడా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నెల్లూరు సురేష్ రెడ్డి, డిటి ఇంచార్జ్ బాలకృష్ణ యాదవ్, ఆదోని పార్లమెంటు కన్వీనర్ విట్టా రమేష్, కడప డిటి అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డి, ఏటి పిడిటి ఇన్చార్జి లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ని కలిసిన మహిళా ఎమ్మెల్యేలు ....

విశాలాంధ్ర-పెనుకొండ : జిల్లాలో తెలుగుదేశం పార్టీ తరఫున గెలిచిన ముగ్గురు మహిళ ఎమ్మెల్యేలు మంగళవారం విజయవాడలోని ఉండవల్లిలోని నారా లోకేష్ నివాసం నందు ముగ్గురు ఎమ్మెల్యేలు రాప్తాడు పరిటాల సునీత, పెనుకొండ ఎమ్మెల్యే సవిత, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి కలసి శుభాకాంక్షలు తెలిపారు, వీరిలో సవిత, సింధూరరెడ్డి, నూతనంగా ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. వారందరికీ కూడా లోకేష్ శు భాకాంక్షలు తెలిపారు.

బాల్య వివాహాల వల్ల అనర్ధాలే అధికంగా ఉంటాయి

ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: బాల్య వివాహాల వల్ల అనర్థాలే అధికంగా ఉంటాయని బాల్య వివాహాల రహిత రెవెన్యూ డివిజన్ గా ధర్మవరం మార్చుకోవాలని ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో సమావేశ భవనంలో ధర్మవరం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిరోధక చట్టం, బాల్యవివాహాల నియమ నిబంధనలు, బాలలపై లైంగిక దాడుల నిరోధక చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. మున్సిపల్ పరిధిలో ఉన్న వార్డు అడ్మిన్లు వార్డ్ వీఆర్వోలు మహిళా పోలీసులకు, రూరల్ పంచాయతీలో ఉన్న పంచాయతీ కార్యదర్శులకు, వీఆర్వోలకు అవగాహన కల్పించారు. ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలు నిలుపుదల చేయాల్సిన బాధ్యత జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఉందని, బాల్య వివాహాల నిరోధించడం అన్ని ప్రభుత్వ విభాగాల బాధ్యత అని తెలిపారు. అమ్మాయి చదువు ఇంటికి వెలుగు అని, బాలిక చదువుకుంటే ఆ కుటుంబం అంతా మంచి వెలుగులో ఉంటుందని తెలిపారు. బాలల హక్కులను కాపాడుతూ, బాలల అభివృద్ధికి ప్రతిఒక్కరూ తోడ్పాటు అందించాలని తెలిపారు. బాల్యవివాహాలను నిలుపుదల చేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రూప్ ప్రజెంటేషన్ చేశారు. కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మి, డిసిపిఓ మహేష్, పరిరక్షణ అధికారులు నాగలక్ష్మి, ఎక్స్టెన్షన్ అధికారులు శాంతి కుమారి, కౌసల్య, బాలల పరిరక్షణ సమితి సిబ్బంది పాల్గొన్నారు.

ఈఏపీ సెట్ ఫలితాల్లో వాసవి కళాశాల విద్యార్థినుల ప్రతిభ

విశాలాంధ్ర-ధర్మవరం: ఈ ఏపీ సెట్ ఫలితాలలో పట్టణంలోని వాసవి బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని పంచాంగం సుప్రియ ఎంసెట్ ఫలితాలలో 2702 వా ర్యాంకును సాధించి అవురా అనిపించింది. వాసవి కళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య కరెస్పాండెంట్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని బ్రాహ్మణ వీధికి చెందిన సుబ్రహ్మణ్యం, వీణరాణి దంపతుల కుమార్తె వాసవి బాలికల జూనియర్ కళాశాలలో కూడా చదువులో కూడా అత్యంత ప్రతిభ కనపరచడం జరిగిందని తెలిపారు. అనంతరం సుప్రియ కు ఇంతటి ర్యాంకు సాధించినందుకు శు భాకాంక్షలు తో పాటు మిఠాయిని తినిపించారు. ఈ ర్యాంకు రావడానికి కృషిచేసిన అధ్యాపక బృందానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సుప్రియ మాట్లాడుతూ తాను ఉత్తమ ఇంజనీర్ కావడమే లక్ష్యంగా తాను చదువును కొనసాగిస్తున్నానని తెలిపారు. మొత్తం మీద ఒక బ్రాహ్మణ కులములో ఈ ర్యాంకు రావడం పట్ల బ్రాహ్మణ సంఘం కూడా ఆశ్రం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు శివశంకర్, అధ్యాపక, బోధ నేతర సిబ్బంది, తోటి విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 12, జూన్ 2024

వినాయకుడికి 101 టెంకాయల సమర్పణ

నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి బయలుదేరిన నాయకులు

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల వరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అత్యధిక మెజార్టీతో గెలుపొందిన పెనుకొండ ఎమ్మెల్యే సవితమ్మ ను తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన మంత్రివర్గంలో మహిళ కోటాలో స్థానం కల్పిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని టీడీపీ నాయకులు నిమ్మల శ్రీధర్ అన్నారు. 101 టెంకా యలు కొట్టి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం బుధవారం అమరావతిలో జరగ నున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవానికి నిమ్మల శ్రీధర్ తో పాటు పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ కమ్మవారిపల్లి సుధాకర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, వార్డు సభ్యులు నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి వెళ్లారు.

సివిల్ సప్లయి హమాలీలకు ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలి

విశాలాంధ్ర-కదిరి: సివిల్ సప్లై హమాలీలకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ డిమాండ్ చేశారు. కదిరి ప్రాంతంలో ముదిగుబ్బ, కదిరి గాండ్లపెంట,తనకల్లు, ఓడిసి మండలాల స్టాక్ పాయింట్ల హమాలీల జనరల్ బాడీ సమావేశం కదిరి స్టాక్ పాయింట్‌లో నిర్వహించారు. సమావేశంలో పలువురు మాట్లాడూ సివిల్ సప్లై హమాలీలకు గత 3 నెలలుగా డీలర్స్ నుంచి వస్తున్న కూలి చెల్లింపులో నిర్లక్ష్య ధోరణి జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పిఎఫ్‌కు సంబంధించి ఆరు ఏడు సంవత్సరాలుగా పని చేసిన హమాలీల పేర్లను వెంటనే లిస్ట్ లో చేర్చాలని డిమాండ్ చేశారు. గతంలో డీలర్స్ ద్వారా కూలి చెల్లించేవారని, గత ఆరు నెలలుగా కాంట్రాక్టర్ ద్వారా చెల్లించాలని తీసుకున్న నిర్ణయంతో నెలనెలా కూలి చెల్లించకపోవడంతో అనేక ఇబ్బందులకు గురి చేయడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జీఎల్ నరసింహులు, పట్టణ కార్యదర్శి జగన్ సివిల్ సప్లై వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు మేస్త్రీలు ఫక్రుద్దీన్, కొండయ్య, కిష్ట, సూరి, వెంకటరమణ, శివ నారాయణస్వామి పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలసిన నిమ్మల అంబరీష్

విశాలాంధ్ర-గోరంట్ల : కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ మంత్రి మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప తనయుడు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నిమ్మల అంబరీష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని యువతకు ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. అలాగే పుష్పగుచ్ఛం అందజేశారు.

విస్తృతంగా మొక్కల పెంపకం చేపట్టాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: వర్షాకాలం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా చెట్లు, మొక్కల పెంపకం చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్. అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మొక్కల పెంపకంపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెట్లు, మొక్కల పెంపకం కోసం డీఎఫ్ఓ, సోషల్ ఫారెస్ట్రీ, బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ఐసిడిఎస్, డిఈఓ, ఉపాధి హామీ, తదితర శాఖల పరిధిలో జిల్లాలో పచ్చదనం సంతరించుకునేలా మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. 30 రకాల చెట్లను నాటేలా దృష్టి పెట్టాలని, ఒకే వీధిలో ఒకే విధమైన చెట్లు ఉండాలని, ఇప్పుడున్న చెట్ల మధ్య ఒకే రకమైన చెట్లు నాటాలన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో వ్యక్తిగతమైన శ్రద్ధ పెట్టి పార్కులలో, ఇతర చోట్ల మొక్కల పెంపకం చేపట్టేలా చూడాలన్నారు. మొక్కల పెంపకంలో స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయాల న్నారు. ఏ వీధికి ఏ రకమైన చెట్లు నాటాలి అనేది గుర్తించా లని, ప్రతి మూడు మీటర్లకు ఒక చెట్టు ఉండాలని, ఎక్కడైనా చెట్లు తుంచేస్తే చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోరి అశోక్‌నగర్, రాంనగర్ 80 ఫీట్ రోడ్, జెఎన్టియు రోడ్, ఆర్టీవో ఆఫీస్ రోడ్, గౌరవ గార్డెన్, తదితర ప్రాంతాలను గుర్తించి మొక్కలను నాటాలన్నారు. నాటిన మొక్కలను సంరక్షించడం అత్యంత ముఖ్యమైనదని, మొక్కలకు ట్రీ గార్డ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. 5, 6 అడుగులకు ఒక మొక్క నాటాలన్నారు. మొక్కల సంరక్షణ కోసం వార్డు స్థాయి అధికారులను నియమించాలన్నారు. ఒక్కొక్క మొక్కనాటి ఒక్కొక్కరికి దత్తత ఇవ్వాలని, ఇంటి వద్దకు వెళ్లి మొక్కలు నాటేటప్పుడు ఆ ఇంటి వారిచేత ప్రమాణపత్రం తీసుకోవాలన్నారు. ప్రజలు కూడా మొక్కల పెంపకంలో భాగస్వామ్యం కావాలని, ఈ విషయమై క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్ర మాలు చేపట్టాలన్నారు. ప్లాంటేషన్‌కు జియో ట్యాగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఎవరైతే మొక్కలు బాగా నాటుతారో వారికి అవార్డు అందిస్తామన్నారు. కలెక్టరేట్లో కూడా మొక్కలను పెంచాలని, ఒక్కోమొక్కకు ఒక కలెక్టరేట్ సిబ్బందికి అడాప్ట్ ఇవ్వాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ చేశాక పక్కనున్న పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఎఫ్ఓ వినీత్ కుమార్, మున్సిపల్ ఆర్డీ మూర్తి పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లు తగిలి టిప్పర్ దగ్ధం..

విశాలాంధ్ర-గోరంట్ల : విద్యుత్ వైర్లు తగలడంతో మట్టిని అన్‌లోడ్ చేస్తున్న టిప్పర్‌కు మంటలు చెలరేగి టిప్పర్ కాలిపోయిన ఘటన మంగళవారం గోరంట్ల మండలంలో చోటుచేసుకుంది. ముదిగుబ్బ-కోడూరు రహదారి(342) విస్తరణ హైవే పనుల సందర్భంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ భూమయ్య గారి పల్లి క్రాస్ వద్ద గల పనుల సందర్భంగా మట్టిని అన్‌లోడ్ చేస్తుండగా డ్రైవర్ అజాగ్రత్త వల్ల విద్యుత్ వైర్లు తగిలి.. షార్ట్ సర్క్యూట్ తగిలి మంటలు టైర్లకు ప్రాకాయి, దీంతో టిప్పర్ మంటలు వ్యాపించి, కాలి పోవడంతో నష్టం జరిగింది, ఫైర్ సిబ్బంది సంఘటన స్థానం చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.

సంత వేలంపాట వాయిదా...

విశాలాంధ్ర-ఓబులదేవరచెరువు : ఓడిచెరువు గ్రామ వారపు సంతకు, మండల కేంద్రంలో లోడ్ అన్ లోడుకు ఈఓఆర్డీ రాజశేఖర్ అధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన వేలంపాటను ప్రభుత్వం నిర్దేశించిన అప్ సెట్ ప్రైస్ రూ.4.05 లక్షలకు పైగా పోటీదారులు చేరుకోలేకపోవడంతో వేలంపాటపై తదుపరి చర్యలు ఏవిధంగా చేపట్టాలని కోరుతూ డీపీఓకు నివేదించామని ఈఓఆర్డీ తెలిపారు. వేలంపాటలో పాల్గొన్న పోటీదారులు రూ.2.01 లక్షల వరకు చేరుకుందని, అదేవిధంగా లోడ్ అన్ లోడుకు ప్రభుత్వం నిర్దేశించిన అప్ సెట్ ప్రైస్ రూ2.05 లక్షలు కాగా వేలంపాటలో పాల్గొన్న పోటీదారులు రూ.80 వేలు వరకు మాత్రమే పాడగలిగారని ఈఓఆర్డి తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వెలువడిన అనంతరం వేలంపాట నిర్వహణ తేదీలను ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవింద్, పంచాయతీ కార్యదర్శులు సుధాకర్, రామలింగారెడ్డి పాల్గొన్నారు.

రాకెట్ల ఆరోగ్య కేంద్రంలో ఆశాడే..

విశాలాంధ్ర-ఉరవకొండ : రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ పావని ఆధ్వర్యంలో మంగళవారం ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ పావని ఆశా కార్యకర్తలకు వివిధ ఆరోగ్య సంబంధిత అంశాలపై అవగాహన కలిగించారు. పసిపిల్లలలో అత్యధిక మరణాలకు కారణమైన అతిసార నివారణకు ఉపయోగించే ఓఆర్ఎస్ ద్రావణం, జింక్ మాత్రల గురించి ఆశా కార్యకర్తలకు వివరం గా తెలియజేశారు. అలాగే ఆశా కార్యకర్తలు వాడే మొబైల్ అప్ వినియోగం గురించి తెలియ చేశారు తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్స్ వాహన వినియాగం గురించి కిల్కారి ఫోన్ సందేశాలు గర్భిణీ బాలింతలకు చేరువయ్యేలా, గర్భ నిర్ధారణ పరీక్షలు చేయుటకు కావాల్సిన కిట్లు అందుబాటులో ఉంచుకొనేలా తగుజాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.కార్యక్రమంలో సిహెచ్ఓ.నాగారంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, సూపర్వైజర్లు, స్వర్ణలత, శేఖర్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుగొండలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-పెనుకొండ: భగవాన్ శ్రీ సత్య సాయి పూర్వ విద్యార్థుల సహకారంతో మంగళవారం పెనుకొండలోని శ్రీ సత్య సాయి శిరిడి సాయి భజన మందిరంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పుట్టపర్తి నుంచి వచ్చిన వైద్య బృందం వచ్చిన రోగులను పరీక్షించి వైద్య సహకారం, వారి కావలసిన మందులను ఉచితంగా అందజేశారు. పుట్టపర్తి నుంచి వచ్చే వైద్య బృందం వారు ప్రతినెలా రెండవ మంగళవారం ఇక్కడికి వచ్చి దీర్ఘకాలిక రోగులైన క్యాన్సర్ లివరు, కిడ్నీలు పక్షవాతం తో బాధపడుతున్న వారికి వైద్యసహకారం అందిస్తారని, ఈ అవకాశాన్ని అవసరమున్నవారు వినియోగించుకోవా లని సత్యసాయి తాలూకా సేవా సమితి అధ్యక్షులు శంకర్ తెలిపారు.

ఎమ్మెల్యే సవితమ్మను కలిసిన ముస్లిం మత పెద్దలు...

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ పట్టణానికి చెందిన దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధిగాంచిన బాబయ్య స్వామి దర్గా పీఠాధిపతి తాజ్ బాబా ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలో పెనుకొండ ఎమ్మెల్యే సవితమ్మను ముస్లిం మత పెద్దలు కలసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే సవితమ్మను, భర్త వెంకటేశ్వరరావును ముస్లిం మత పెద్దలు ప్రార్థన చేసి దీవించారు, భవిష్యత్తులో రాజకీయంగా అత్యున్నత స్థానాలకు ఎదగాలని కోరుకున్నారు. కార్యక్రమంలో తాజ్ బాబా కుమారుడు సయ్యద్ సనవుల్దీన్, తెదేపా నాయకుడు దాదు, ముస్లిం నాయకులు ఫర్విద్దీన్, జంపాన్ని నిజాముద్దీన్ ,ఒబేదుల్లా, ముజాబీన్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-కొత్తచెరువు : మండల పరిధిలోని మైలేపల్లి చెరువు వద్ద మంగళవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వేములేటిపల్లి గ్రామానికి చెందిన రామాంజనేయులు, పని నిమిత్తం కొత్తచెరువుకు మోటార్ బైక్‌లో వస్తుండగా జానకంపల్లి గ్రామానికి చెందిన సుధాకర్, మోటార్ బైకులో మైలేపల్లికి వెళ్తూ ఒకరినొకరు ఢీకొన్నారు. దీంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. వీరిని 108 వాహనంలో ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ రాజా రమేష్ తెలిపారు.

సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిన నాయకులు

విశాలాంధ్ర-పెనుగొండ : పెనుకొండ నియోజకవర్గానికి సంబంధించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి పెనుకొండ నుంచి ఎమ్మెల్యే సవితమ్మ ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు. అనేకమంది బస్సుల్లోనూ సొంత వాహనాల్లో విజయవాడకు బయలుదేరి వెళ్లారు, సవితమ్మకు మంత్రి పదవి ఇస్తారని ఎన్నో ఆశలతో విజయవాడ బయలుదేరి వెళ్లారు ఆమెతో కలిసి ప్రమాణ స్వీకారం చేయబోవు స్థలాన్ని పరిశీలించారు అనంతరం బసజేసే హోటల్‌లో ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలిపారు.

అగళి నుంచి..

విశాలాంధ్ర - అగళి : నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రెండవసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకరానికి మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఇటీవల వెలువడిన ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన పార్టీ నుంచి 164 మంది కూటమి అభ్యర్థులు గెలుపొందిన విషయం తెలిసిందే. చంద్రబాబు ముఖ్యమంత్రిగా గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని ఐటీ పార్క్ సమీపంలో బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో జెడ్పిటిసి ఉమేష్ ఆధ్వర్యంలో ప్రతి పంచాయతీ నుంచి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. సోమ, మంగళ వారాల్లో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. జడ్పిటిసి ఉమేష్, మండల ప్రధాన కార్యదర్శి జయన్న, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాసులు, కోడి పల్లి రమేష్, కెంచ యాదవ్, ఇరిగేపల్లి అశోక్ , కసాపురం శివన్న తదితరులు తరలివెళ్లి మంగళవారం కనకదుర్గమ్మను దర్శించుకున్నారు.

గుడిబండ మండలం నుంచి..

విశాలాంధ్ర-గుడిబండ : ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి రావడం విదితమే. ఈ సందర్భంగా బుధవారం జరిగే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం వేడుకకు గుడిబండ మండలంలోని తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన పార్టీ నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి రోజులు రానున్నాయని, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మండల మైనార్టీ నాయకుడు షబ్బీర్, మాజీ సర్పంచ్ శ్రీనాథ్, గుడిబండ ఎంపీటీసీ వనజ శశిధర్, మంజు నాథ్, మారుతి, బూదిపల్లి జయరామప్ప, లాయర్ శివకుమార్, వెంకటాద్రి, జానీ హను మంతి (ఎస్సై) బిజెపి మండలాధ్యక్షుడు ఉమేష్ తరలివెళ్లారు.

రొళ్ల మండలం నుంచి ...

విశాలాంధ్ర-రొళ్ల: కృష్ణా జిల్లా గన్నవరం మండలంలోని కేసరపల్లి సమీపంలో జరిగే నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రెండవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం వేడుకలకు రొళ్ల అగళి మండలంలోని తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన పార్టీ నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి రోజులు వస్తున్నాయని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల దాసిరెడ్డి,భాజపా ఎమ్.ముద్దరాజు తెదేపా మండల బి.సి సెల్ అధ్యక్షులు దాసప్పపాళ్యం నాగరాజు పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షులు బ్యాడగేరి మూర్తి,టీడీపీ కో ఆర్డినేటర్ రామకృష్ణ క్లస్టర్ ఇంచార్జ్ భరత్ టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి జి.కె ఈరన్న తదితర తెదేపా బిజెపి జనసేన నాయకులు పంచాయతీ నుంచి అమరావతికి తరలి వెళ్లారు.

కూడేరు మండలం నుంచి..

విశాలాంధ్ర-కూడేరు: గన్నవరం ఎయిర్‌పోర్టు సమీపంలో సీఎంగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకరానికి మంగళవారం ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం నుండి భారీ సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. కూడేరు, చోళ సముద్రం, అరవకూరు, కమ్మూరు, కరట్లపల్లి, కదరగుంట తదితర గ్రామాల నుండి భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. నాయకులు చోళ సముద్రం మురళి, జయప్రకాష్ గౌడ్, కుమార్ గౌడ్, శ్రీధర్ నాయుడు, అరవకూరు పుట్ట నరేష్, చెన్నయ్య తదితరులు భారీగా వివిధ వాహనాల్లో తరలివెళ్లారు.

యాడికి మండలం నుంచి..

విశాలాంధ్ర-యాడికి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయు కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరిపల్లి సమీపంలోని గన్నవరం విమానాశ్రయం వద్ద జరుగు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి యాడికి మండల టిడిపి నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. యాడికి మండలం నుండి ఒక ఆర్టీసీ బస్సులో 50 మంది కార్యకర్తలు స్థానిక లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద నుండి తరలి వెళ్లారు. ప్రమాణ స్వీకారో త్సవానికి తరలి వెళుతున్న బస్సును స్థానిక మండల టిడిపి నాయకులు జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య,పరిమి చరణ్, దడియాల ఆదినారాయణ తదితర నాయకులు తరలి వెళ్ళారు.

గోరంట్లలో ఉమర్ ఖాన్ ఆధ్వర్యంలో.. సీఎం ప్రమాణ స్వీకార వీక్షణకు ఏర్పాట్లు

విశాలాంధ్ర-గోరంట్ల : గోరంట్ల బస్టాండ్ సర్కిల్‌లో మైనార్టీ టీడీపీ యువ నాయకుడు ఉమర్‌ఖాన్ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు, ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారో త్సవం కార్యక్రమాన్ని ప్రజలంతా తిలకిం చేందుకు పెద్దఎత్తున ఎల్ఈడి టీవీ స్క్రీన్ ఏర్పాటు చేస్తున్నాడు, బస్టాండ్ రోడ్డు హైవే పనుల సందర్భంగా ఆ ప్రాంతం గుంతలమయం కావడం.. చిన్న పాటి వర్షానికి నీళ్లు నిలబడిపోవడంతో కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు, దీంతో ఉమర్‌ఖాన్ తన సొంత నిధులతో జెసిబి ద్వారా మట్టి పోయించాడు.

ప్రమాణ స్వీకారం తిలకించేందుకు హీరేహాల్‌లో ఏర్పాట్లు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: ఆంధ్ర ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి గా నార చంద్రబాబునాయుడు విజయవాడ లోని కేసరపల్లి ఐ.టి పార్కు వద్ద బుధవారం ప్రమాణస్వీకారం కార్యక్రమంకు ప్రత్యక్ష ప్రసారంకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఎంపీడీవో రఘునాథ్ తెలిపారు. డి. హీరేహాళ్ మండల కేంద్రంలోని శ్రీ నీలకంఠేశ్వర స్వామి కళ్యాణమండపంలో నిర్వహిస్తున్న ప్రత్యక్ష ప్రసారం టెలి కాన్ఫరెన్స్ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉదయం 9 గంటలకు హాజరు కావాలని ఆయన ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారం లైవ్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అనంతపురం ఆదేశాల మేరకు కార్యక్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జెడ్పిటిసి సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల ప్రాదేశిక సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు గ్రామ పంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచులు, మండల స్థాయి అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శులు, క్రాంతి పథకం సిబ్బంది, గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది హాజరై దిగ్విజయం చేయాలని కోరారు.

బొమ్మనహాల్ మండలం నుంచి..

విశాలాంధ్ర-బొమ్మనహాల్: రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు నేడు బుధవారం ప్రమాణస్వీకారం చేస్తున్నా నేపథ్యంలో బొమ్మనహాల్ మండలం నుండి తెలుగుతమ్ముళ్లు తరలి వేళ్లారు. టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బొమ్మనహాల్, ఉద్దేహాల్, శింగనహళ్లి, గోవింద వాడ, దర్గా హొన్నూరు తదితర గ్రామాల నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. సింగల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, మాజీ జడ్పీటీసీ కుమ్మరి మల్లికార్జున, తిమ్మరాజు, ముల్లంగి నారాయణస్వామి, మహేంద్ర, పయ్యావుల నాగరాజు నవిన్, సంగప్ప సైకిల్ షాపు హనుమంత, శీన పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రం తనిఖీ ....

విశాలాంధ్ర-ఓబులదేవరచెరువు : స్థానిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని డిస్ట్రిక్ ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర నాయక్ తనిఖీ చేశారు. గర్భిణీలకు, ఆసుపత్రి ప్రసవాలు, బాలింతల సేవలు, శిశు వుల వ్యాధినిరోధక టీకాలను సకాలంలో వేయించాలని, ప్రభుత్వం అందించే ఆరోగ్యం పథకాల గురించి గ్రామ ప్రజలకు తెలియజేయా లని తెలిపారు. కార్యక్రమములో వైద్యాధికారి భానుప్రకాష్, సబ్ యూనిట్ ఆఫీసర్ దేవలా నాయక్, సూపర్‌వైజర్ శశిధర్ పాల్గొన్నారు

రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం కృషి చేయాలి

విశాలాంధ్ర -రాయదుర్గం: ప్రత్యేక హోదా కోసం కేంద్ర ప్రభుత్వంతో ,కృషి చేయాలని బీఎస్పీ సమాజ్ వాది పార్టీ స్టేట్ సెక్రెటరీ చిందనూరు నాగరాజు ప్రకటనలో పేర్కొన్నారు నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలో మంత్రి పదవులకోసం చర్చిస్తున్నారు, ప్రత్యేక హోదా కావాలని. నేడు జరగబోయే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చి వారం రోజులు గడిచిన ప్రత్యేక హోదా గురించి నాయకులు చర్చలు జరపడం లేదన్నారు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడడానికి చంద్రబాబు నాయుడు ప్రత్యేక కీలకపాత్ర ఆంధ్ర ఎంపీలే కారణం ఇలాంటి సమయంలో.ప్రత్యేక హోదా గురించి ఇంతవరకు ఏ నాయకులు నోరు మెదపడం లేదన్నారు గత పది సంవత్సరాలుగా బిజెపి పార్టీకి పూర్తి మెజారిటీ ఉన్నందువల్ల ప్రత్యేక హోదా అంశము. చంద్రబాబు నాయుడు గానీ జగన్మోహన్ రెడ్డి గాని. మాట్లాడడానికి అవకాశం దొరకలేదన్నారు. ఇప్పుడు ప్రత్యేక హోదా చంద్రబాబు నాయుడు చేతుల్లోనే ఉన్నందున బలంగా ప్రయత్నించి ప్రత్యేక హోదా ఆంధ్ర ప్రజలకి బహుమతిగా ఇవ్వాలని కోరారు

సబ్సిడీ ధరలతో కంది విత్తనాలు సరఫరా....

విశాలాంధ్ర-అగళి : మండలంలోని రైతులకు సబ్సిడీతో కంది విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ తెలిపారు.మండల వ్యాప్తంగా మొత్తం 11 రైతు భరోసా కేంద్రాలలో ఎల్ఆర్జి 52 కందివిత్తనం రకం అందుబాటులో ఉందని, ఒక బస్తా నాలుగు కేజీలకు 392 రూపాయల ఉందని కావాల్సిన రైతులు ఆయా రైతు భరోసా కేంద్రంలో విత్తనాల పొందవచ్చన్నారు.